# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 20 జూలై 2024 | పేజీలు 8





సూరారం శివాలయం ఎదురుగా ఇంటి అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్.. గతంలో కూల్చివేసింది..!

మాధవ్ పత్తి.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 19:

టిజి-బిపాస్ చట్టంలో లోపాలు ఉన్నాయో..! లేక టౌన్‌ప్లానింగ్ వ్యవస్థపై ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారో ఏమో కానీ..! మున్సిపల్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని స్పష్టమవుతుంది.. చర్యలకు టాస్క్ ఫోర్స్ నోడల్ అధికారికి సమాచారం మాత్రమే ఇస్తామని చెబుతున్న సర్కిల్-26 అధికారులు.. నర్సాపూర్ హైవే పక్కన కమర్షియల్ అనుమతులకు బదులు, రెసిడెన్షియల్ అనుమతుల నిర్మాణాలపై ప్రశ్నిస్తే సమాధానం లేదు.. సర్కిల్-26 డిప్యూటీ సిటీ ప్లానర్ దాటవేసే ధోరణితో సమాధానం ఇస్తుండగా..! ఏరియా సెక్షన్ సూపర్‌వైజర్ మాత్రం అసలు ఫోన్‌లు కూడా ఎత్తరు.. విషయాన్ని డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. అవును సంబంధిత అధికారుల సమాధానం కమిషనర్ వద్ద ఉండదు కదా..! జంట సర్కిల్‌లో సుదీర్ఘకాలం విధులు నిర్వర్తిస్తూ..! అక్రమ కట్టడాలను ప్రోత్సహించడం టిపిఎస్‌కు అలవాటైపోయింది.. ఇక ఉన్నతాధికారులకు వాటాలు వెళ్తుండటంతో అక్రమ నిర్మాణాలు "మూడు పూవులు- ఆరు కాయలు" అన్నచందంగా తయారైంది.. గాజులరామారం జీహెచ్‌ఎంసి సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్‌లో వసూల్ రాజాల ఉదంతంపై "పెన్ పవర్" ప్రత్యేక కథనం..






నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన ఇంటి అనుమతుల కమర్షియల్ కాంప్లెక్స్..

# రెసిడెన్షియల్ అనుమతులతో..!
# కమర్షియల్ కాంప్లెక్స్‌లు

**సూరారం 129 డివిజన్‌లో..టౌన్‌ప్లానింగ్ సౌజన్యంతో జోరుగా అక్రమ కట్టడాలు..**

- సూరారం శివాలయం ఎదురుగా "వెంకటేష్" అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసినా..! పూర్తి చేసిన వైనం..!
- ప్రియదర్శిని హోటల్ పక్కనే "రాజశేఖర్" అక్రమ కట్టడం..హైవే పక్కనే కమర్షియల్ కాంప్లెక్స్..
- సిద్ధి వినాయక నగర్‌లో కూల్చివేతలకు "స్పీకింగ్ ఆర్డర్" జారీచేసి 2 నెలలు..! చర్యలు శూన్యం..
- జీహెచ్‌ఎంసి టాస్క్ ఫోర్స్ చర్యల పేరుతో.. టౌన్‌ప్లానింగ్‌లో అక్రమ నిర్మాణాల దందా..?
- జవాబుదారీ తనానికి స్వస్తి పలికి..! ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్న జీహెచ్‌ఎంసి టౌన్‌ప్లానింగ్..
- టిజి-బిపాస్ చట్టం అధికారులకు, అక్రమార్కులకు చుట్టంగా మారిన వైనం..

-2లో

# మహంకాళీ బోనాల జాతరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



- సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఆలయ అర్చకులు
- సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన అర్చకులు
- కార్యక్రమంలో ఎంపీ అనిల్, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి


-4 లో

# బౌరంపేటలో..! అక్రమ షెడ్లు కూల్చివేత..!

**సర్వే నెంబర్ 232లో నాలుగు భారీ షెడ్లను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు..**

- మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో.. టిపిఎస్ సంజునా ఆధ్వర్యంలో చర్యలు..
- అనుమతులు తీసుకోకుండా అక్రమంగా నిర్మించారన్న కమిషనర్ సత్యనారాయణ..
- గతంలో కూల్చివేసినప్పటికీ మళ్ళీ నిర్మించారు.. మరోసారి పునరావృతం అయితే కేసులు పెడతాం..

-3 లో



# రెసిడెన్షియల్ అనుమతులతో..! కమర్షియల్ కాంప్లెక్స్‌లు..


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
జీహెచ్ఎంసి..! టౌన్‌ప్లానింగ్‌లో సెటిల్మెంట్లు..?


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
"స్పీకింగ్" ఆర్డర్ అంటే..! "చిత్తు" కాగితమేనా..?


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్‌లో..! ఆ టీపీఎస్ లదే ఇష్టారాజ్యం..!


సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్‌లో..! ఆ టీపీఎస్ లదే ఇష్టారాజ్యం..!


సిద్ది వినాయక నగర్‌లో స్పీకింగ్ ఆర్డర్ జారీచేసిన అక్రమ నిర్మాణం.. ఫైల్ ఫోటో.. ప్రస్తుతం రంగులు వేశారు..

**GREATER HYDERABAD MUNICIPAL CORPORATION**
Office of the Dy. Commissioner,
Circle No.26, Kukatpally Zone,
Gajularamaram, Hyd.

**Speaking Order issued under TS-bPASS Act 2020 & GHMC Act 1955**

No.5066/UC/TPS/C-26/KPZ/GHMC/2024 Dt.27.04.2024

**Sub:** GHMC – T.P.Section – Circle No.26 – Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram – Speaking order issued under TS-bPASS Act 2020/ GHMC Act 1955– Regarding.

**Ref:** 1.This office permit No.NIL
2.This Office registered under UCIMS vide UC No.5066.
3.This office Show cause Notice No.5066/UC/TPS/C26/KPZ/ GHMC/2024 dt: 18.04.2024.
4.Your Reply: Nil.

******

Whereas, it is to inform that you have made the following Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram, which is contrary to the provisions of TS-Bpass& GHMC Act and Bye- Laws made there under as given below.

Details of the deviations / unauthorized constructions:

1. You have not obtained the building permission from GHMC.

2. You have Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor without taking prior permission from GHMC and also not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram.

3. This office is directing you to stop the unauthorized construction work and also directing you to not to proceed with any further construction activities.

Photograph of the unauthorized construction:



సిద్ధి వినాయక నగర్ అక్రమ నిర్మాణానికి గత ఏప్రిల్ 27న స్పీకింగ్ ఆర్డర్..

In this regard, a show cause notice was issued to you vide reference 3rd cited, instructing to submit reply as to why action shall not be taken against the unauthorized construction TS-bPASS Act 2020/ GHMC Act 1955.

Further, it is also to inform that you have not submitted any reply to this office notice, which implies that you do not have any reply to say and you are admitting that the above mentioned unauthorized construction is being done by you knowingly, which is highly offensive and contrary to the provisions of TS-bPASS Act 2020/ GHMC Act 1955.

Hence, you are hereby directed to remove the unauthorized construction within **(15)** days from the date of receipt, failing which same will be removed departmentally and the expenses incurred will be recovered from you.

27/4
**Dy. Commissioner**
**Gajularamaram Circle-26, GHMC**
27/4/24 27/4/2024

To
The Owner/Occupier,
Beside Sri Mallikarjuna Washing Center,
Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram.

**అక్రమ నిర్మాణాలే లక్ష్యంగా టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ కొనసాగుతుంది..! మరోవైపు నిష్ణాతులైన టౌన్‌ప్లానింగ్ అధికారులు సుదీర్ఘకాలం గాజులరామారం సర్కిల్‌లోనే విధులు నిర్వర్తిస్తూ..! అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారు.. జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు, బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు.. వివరణకై ఫోన్‌లు చేసినా.. స్పందించకుండా అక్రమ నిర్మాణాలతో లక్షలు దండుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. ఉన్నతాధికారుల వరకు వాటాలు వెళ్తుండటంతో, స్థానిక టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని తీవ్ర విమర్శలకు తావిస్తోంది.. జోనల్ కమిషనర్ కూడా ఇంచార్జ్ బాధ్యతలు కావడంతో ..! సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ అధికారులు హద్దుమీరి అక్రమార్కులకు సహకరిస్తున్నారు..**

-

**మొదటి పేజి తరువాయి**

జీహెచ్ఎంసి గాజులరామారం సర్కిల్–26 టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడాలపై మున్సిపల్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ప్రధాన రహదారి పక్కనే కమర్షియల్ అనుమతులు ఇవ్వాల్సి ఉండగా..! రెసిడెన్షియల్ అనుమతులు మంజూరు చేస్తూ..! అదనపు అంతస్తులు, అక్రమ సెల్లార్‌లు, నిబంధనలకు తిలోదకాలు..! అక్రమం అంటూ కూల్చివేసిన నిర్మాణాన్ని మళ్ళీ నిర్మాణం పూర్తి చేసినా పట్టించుకోరని ఆరోపణలు ఉన్నాయి.. స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చిన అక్రమ నిర్మాణం కూడా రంగులు వేస్తున్నప్పటికీ..! చర్యలు తాము తీసుకోబోమని, టాస్క్ ఫోర్స్ మాత్రమే కూల్చివేతలు చేపట్టాలని అధికారుల సమాధానం వింతగా ఉంది.. టాస్క్ ఫోర్స్ చర్యల పేరుతో, సూరారం 129 డివిజన్ పరిధిలో..! టౌన్‌ప్లానింగ్ అధికారుల ధనార్జనకు నిదర్శనంగా నిలిచిన మూడు అక్రమ కట్టడాలపై ఈనాటి ప్రత్యేక వార్తా కథనం..

## కూల్చివేసిన నిర్మాణం పూర్తిచేస్తే..! సక్రమమేనా..?

సూరారం శివాలయం ఎదురుగా గడ్డం వెంకటేష్ అక్రమ నిర్మాణం నిబంధనలకు విరుద్దంగా నిర్మించారని గతంలో కూల్చివేతలు జరిపారు.. సదరు నిర్మాణానికి నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన కమర్షియల్ అనుమతులు జారీ చేయాలి, కానీ అనుమతులు లేవని ఒకరు..! రెసిడెన్షియల్ అనుమతులు జీం2 ఇచ్చారని మరొకరు ఆరోపిస్తున్నారు.. ఈ విషయంపై ఏరియా టిపిఎస్ సంగీతతో ప్రస్తావించడానికి ఫోన్‌లో ప్రయత్నించగా స్పందించలేదు.. కూల్చివేతలు చేపట్టిన అధికారులు

అదే కట్టడానికి..! భారీగా ముడుపులు పుచ్చుకుని, మళ్ళీ నిర్మించుకోవడానికి సహకరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.. అందుకు చర్యల అనంతరం, అక్రమార్కులు నిర్మాణం పూర్తి చేయడమే అందుకు నిదర్శనం.. ప్రస్తుతం గడ్డం వెంకటేష్ అక్రమ నిర్మానికి రంగులు వేసి సైకిల్ స్టోర్స్ కోసం అద్దెకు ఇచ్చినట్లు తెలుస్తోంది.. అధికారుల సహకారం అంటే ఆశామాషి కాదని నిరూపించారు..

## రంగులేస్తే..! అక్రమం సక్రమం అవుతుందా..?


గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్–26 పరిధి 129 సూరారం డివిజన్ సాయిబాబా గుడి ఎదురుగా..! ప్రియదర్శిని హొటల్ పక్కనే "రాజశేఖర్" అనే వ్యక్తి "జీం2" ఇంటి అనుమతులతో..! కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు.. సెట్‌బ్యాకులు లేకుండా, అదనపు అంతస్తులతో ప్రధాన రహదారి పక్కనే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తుంటే..! సంబంధిత అధికారులు టాస్క్ ఫోర్స్ చర్యల పేరుతో.. కాలయాపన చేస్తూ అక్రమార్కులకు సహకరిస్తున్నారు.. టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇచ్చిన అనుమతులకు, నిర్మాణాలకు ఎలాంటి సంబంధం ఉండదు.. అయినప్పటికీ ముడుపులు దండుకుని చూసీచూడనట్టు వ్యవహరిస్తారని ఆరోపణలు వస్తున్నాయి..

## అనుమతులు రెసిడెన్షియల్..! కట్టడాలు కమర్షియల్..!

అధికారులే అక్రమార్కులైతే..? అక్రమ కట్టడాలకు కొదవేముంది..? కమర్షియల్ అనుమతులు ఇవ్వాల్సిన ప్రధాన రహదారి పక్కన..! తూతూ మంత్రంగా రెసిడెన్షియల్ అనుమతులు జారీచేస్తూ..! అక్రమార్కులతో కుమ్మక్కై ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.. సర్కారుకు చేరాల్సిన ఆదాయాన్ని అధికారులే కాజేస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్–26 పరిధిలో..! టౌన్‌ప్లానింగ్ అధికారులు 129 సూరారం డివిజన్‌లో నర్సాపూర్ ప్రధాన రహదారిలో రెండు నిర్మాణాలకు రెసిడెన్షియల్ అనుమతులు జారీ చేశారు.. అనుమతులు ఇచ్చిన నిర్మాణాలపై టౌన్‌ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణా లోపమో లేక..! తీసుకున్న ముడుపులకు సహాయార్థమో తెలీదు కానీ..! రెసిడెన్షియల్ (ఇంటి) అనుమతులతో, కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్నారు.. ఇదంతా అధికారులకు, అక్రమ నిర్మాణ దారులకు నడుమ ఒప్పందంలో భాగమే అంటూ పలువురు ఆరోపిస్తున్నారు..

## స్పీకింగ్ ఆర్డర్‌లు ఇచ్చినా..! చర్యలు శూన్యం..

సూరారం 129 డివిజన్ సిద్ధివినాయక నగర్‌లో ఎలాంటి అనుమతులు లేని అక్రమ కట్టడానికి 2024 ఏప్రిల్ 27న స్పీకింగ్ నోటీసులు జారీచేసిన గాజులరామారం సర్కిల్–26 డిప్యూటీ కమిషనర్.. నిర్మాణంలో యధావిధిగా పనులు చేస్తున్నారని పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనాలతో దృష్టికి తీసుకెళ్ళినా చర్యల్లేవు.. కేవలం అధికారుల సహకారంతో నిర్మాణం పూర్తి చేసి రంగులేశారు.. ఈ వ్యవహారంలో టిపిఎస్ అండతోనే నిర్మించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.. డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళగా.. చర్యల కోసం టాస్క్ ఫోర్స్ టీమ్ ఉందని, తమకు సంబంధం లేదని గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి చెప్పడం గమనార్హం.. మూడు నెల్లు గడిచినా చర్యలు లేకపోవడం, యధావిధిగా నిర్మాణ పనులతో బయట రంగులు లోపల పనులు.. అధికారుల అక్రమార్జనకు ఇదో నిదర్శనం..



# బౌరంపేటలో..!

- ముున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో.. టిపిఎస్ సంజునా ఆధ్వర్యంలో చర్యలు..
- అనుమతులు తీసుకోకుండా అక్రమంగా నిర్మించారన్న కమిషనర్ సత్యనారాయణ..
- గతంలో కూల్చివేసినప్పటికీ మళ్ళీ నిర్మించారు.. మరోసారి పునరావృతం అయితే కేసులు పెడతాం..

# అక్రమ షెడ్లు కూల్చివేత..!



## సర్వే నెంబర్ 232లో నాలుగు భారీ షెడ్లను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు..



**దుండిగల్, పెన్ పవర్, జూలై 19:** దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలో నాలుగు అక్రమ షెడ్లను మున్సిపల్ అధికారులు కూల్చివేశారు.. సర్వే నెంబర్ 232 పట్టాభూమిలో సుమారు ఎకరంన్నర స్థలంలో నాలుగు అక్రమ షెడ్లు నిర్మించారన్న..! స్థానికుల ఫిర్యాదుతో మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ ఆదేశాలతో, టిపిఎస్ సంజునా ఆధ్వర్యంలో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు.. గతంలో ప్రారంభంలో ఒకసారి కూల్చివేసినప్పటికీ మళ్ళీ షెడ్లను నిర్మించారని కొందరు స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.. అయతే సదరు ఫిర్యాదు దారులు అధికార పార్టీకి చెందిన వారుగా స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఫిర్యాదు దారులను ప్రలోబపెట్టేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం అయినట్లు సమాచారం.. అనుమతులు తీసుకుంటే సుమారు రూ.1 కోటి వరకు ఖర్చు అవుతుందని, నాలుగు భారీ షెడ్లను ఎలాంటి అనుమతులు లేకుండానే దర్జాగా నిర్మిస్తుండగా.. శుక్రవారం మున్సిపల్ సిబ్బంది షెడ్లను కూల్చివేశారు.. కమిషనర్ కె.సత్యనారాయణ మాట్లాడుతూ భారీ షెడ్ల నిర్మాణాలకు హెచ్‌ఎండిఏ అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని సూచించారు.. ప్రమాదాలు సంభవించ కుండా నిబంధనలకు అనుగుణంగా షెడ్ల నిర్మాణాలు ఉండాలని అన్నారు.. బౌరంపేట్ సర్వే నెంబర్ 232లో జైపాల్ రెడ్డి అనే వ్యక్తి నాలుగు భారీ షెడ్లకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని అన్నారు.. మరోసారి షెడ్లను నిర్మిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ హెచ్చరించారు..

## చైన్‌మెన్‌లకు కమిషనర్ ఆదేశాలు..

అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారినికి చేరవేయాలని, మున్సిపల్ చైన్‌మెన్‌లను కమిషనర్ ఆదేశించారు.. ఫిర్యాదులు వచ్చేవరకు జాప్యం చేయకుండా, అక్రమ నిర్మాణాల జాబితాను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.. ఇకమీదట అక్రమ షెడ్లు, అనుమతుల్లేని బహుళ అంతస్తుల నిర్మాణాలపై చైన్‌మెన్‌ల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.. చైన్‌మెన్‌లు నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తే, చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.. ఇకమీదట అక్రమ కట్టడాలపై నిరంతర చర్యలు ఉంటాయని కమిషనర్ సత్యనారాయణ అన్నారు..



బౌరంపేటలో నాలుగు అక్రమ షెడ్లు..కూల్చివేతలకు ముందు..

# టార్గెట్ హరీశ్.. అపుడు అగ్గిపెట్టె.. ఇపుడు పెన్ను దొరకలేదని ట్రోలింగ్

**ఇప్పుడు పెన్ను దొరకలేదంటూ ట్రోలింగ్**

**మరోమారు కేసీఆర్ తప్పిన మాటలన్నీ తెరపైకి..**

**దళితుడే సీఎం, భగీరథ నీళ్లు అన్నీప్రస్తావన**

**రుణమాఫీతో రైతులు, కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్**






**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ నేతలు, శ్రేణులు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేతల హరీశ్ రావు టార్గెట్ గా సామాజిక మాధ్యమాల్లో ముప్పేట దాడికి దిగుతున్నారు. పంద్రాగస్టులోగా పంటరుణమాఫీ చేసి చూపించామని హరీశ్ తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్ స్టా, వాట్సాప్ లో తమదైన శైలిలో మాజీ మంత్రిపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సిద్దిపేటలో పెట్రోల్ పైన పోసుకున్న హరీశ్ రావుకు అగ్గిపెట్టె దొరకలేదని, ఇప్పుడు రాజీనామా పత్రంపై సంతకం చేసేందుకు పెన్ను దొరకడం లేదంటూ ట్రోల్ చేస్తున్నారు. ఇదే అదనుగా తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలనూ తెరపైకి తెస్తున్నారు. దళితుడిని ముఖ్యమంత్రినిక చేయకపోతే తలనరుక్కుంటానంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యల వీడియోలను వైరల్ చేస్తున్నారు. అలాగే మిషన్ భగీరథ నీళ్లియ్యకపోతే ఓట్లడగను అని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ ఆ వీడియోలను కూడా పోస్ట్ చేస్తున్నారు. కేసీఆర్ ఫాంహౌస్ సీఎం అని రేవంత్ రెడ్డి ఫార్మర్స్ రిఫార్మర్ అంటూ పోస్టర్లను పోస్ట్ చేస్తున్నారు. ఎంపీ రేణుకా చౌదరి హరీశ్ రావు రాజకీయ సన్యాసం తీసుకోవాలని, ఏకంగా కాషాయ వస్త్రాలనే పంపుతాని ప్రెస్ మీట్ లో చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా అదే స్థాయిలో స్పందించారు.

**గన్ పార్కు వద్దకు ఉద్యమకారులు**

అబద్దాల హరీశ్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు వివిధ రూపాల్లో చేస్తున్నారు. ఇదిలా ఉండగా అబద్ధాల హరీశ్ గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి ముక్కు నేలకు రాసి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించారు.

**నేనలా అనలే: హరీశ్**

'నాకు పదవులు, రాజీనామాలు కొత్త కాదు. ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారినవర్గాలకు నా వల్ల మంచి జరుగుతుంది అంటే పదవులకు రాజీనామా ఎన్నిసార్లు చేయడానికైనా వెనుకాడను. రైతు రుణమాఫీ చేసినంత మాత్రానే రాజీనామా చేస్తానని నేను చెప్పలే.. రుణమాఫీతో పాటుగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తే రాజీనామా చేస్తానన్నాను. కావాలంటే.. అప్పటి నా వీడియో బైట్ చెక్ చేసుకోవాలె.నేను చేసిన సవాలుకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నా'

# మహంకాళీ బోనాల జాతరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

**హైదరాబాద్ పెన్ పవర్:**సికింద్రాబాద్ మహంకాళీ బోనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆలయ అర్చకులు ఆహ్వానించారు. ఈ రోజు సచివాలయంలో ముఖ్యమంత్రిని అర్చకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బోనాల జాతరకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠం చేయాలి**

రానున్న మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్‌తో సమాంతరంగా సెమీరెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్లే స్కూల్ తరహాలో మూడో తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలన్నారు.

అంగన్వాడీలలో విద్యాబోధనకు అదనంగా ఒక టీచర్‌ను నియమించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. నాలుగో తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకునేలా ఉండాలన్నారు. గ్రామాల నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలన్నారు. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకటిరెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిధులతోపాటు సీఎస్ఆర్ ఫండ్స్‌తో విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

# ఈ ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**అల్పపీడనం వాయుగుండంగా మారినట్లు వెల్లడి**

**జగిత్యాల, నిర్మల్ తదితర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**

**వివిధ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం**



**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో పలు ప్రాంతాల్లో శుక్రవారం అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాన్ని ఆనుకొని వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేడు వాయుగుండంగా మారినట్లు తెలిపింది. ఒడిశాలోని పూరీకి ఆగ్నేయంగా 70 కిలో మీటర్లు, ఏపీలోని కళింగపట్నం తూర్పు-ఈశాన్యంగా 240 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపింది. రేపు ఉదయం వాయవ్య దిశగా పయనించి పూరీ సమీపంలో ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ-వాయవ్య దిశగా కదిలి 24 గంటల్లో క్రమంగా బలహీనపడుతోందని తెలిపింది. ఈ క్రమంలో రాగల రెండు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి, భువనగిరి, కామారెడ్డి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, సంగారెడ్డి, కామారెడ్డి, నారాయణపేట జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం ఆదిలాబాద్, కుమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది.

# పురుషుల కంటె మహిళలకే ఒత్తిడి ఎక్కువ



హైదరాబాద్ పెన్ పవర్:దేశ వ్యాప్తంగా మానసికంగా బాధ పడే వారి గురించి ఓ సంస్థ?అధ్యయనం చేసింది. యువర్? దోస్త్? అనే సంస్థ ఎమోషనల్ వెల్‌నెస్ స్టేట్ ఆఫ్ ఎంప్లాయీస్ అనే పేరుతో చేసిన సర్వేలో దేశంలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా మానసికంగా ( మెంటల్?) బాధపడుతున్నారని తేలిందని వెల్లడించింది. దేశంలో ఉద్యోగం చేసే 5 వేల మందిని సర్వే చేసినట్లు ఆ నివేదికలో పేర్కొంది. మగవారితో పోలిస్తే ఆఫీసుల్లో పనిచేసే మహిళలు ఎక్కువగా ఒత్తిడికి గురవుతున్నారని సర్వే ప్రతినిధులు తెలిపారు. సర్వే చేసినవారిలో 72.2 శాతం మహిళలు ఇబ్బంది పడుతున్నారని.. పురుషులను అవే ప్రశ్నలు అడుగగా 53.64 శాతం మంది మాత్రమే మెంటల్? టెన్షన్? పడుతున్నారని తెలిపారు. పని విషయంలో సమతుల్యత పాటించే విషయంలో 12 శాతం మంది పురుషులు.. 18 శాతం మంది మహిళలు వ్యక్తిగతంగా వృత్తిపరంగా ఇబ్బందులు పడుతున్నారు. మహిళల్లో ఒత్తిడికి కారణాలు పేర్కొంటూ.. గుర్తింపు లేకపోవడం.. తోటి ఉద్యోగులతో కలవలేకపోవడం.. ప్రతి దానికి భయపడటం.. ఏ పని చేస్తే ఏమవుతుందో అని అనుమానంగా ఉండటం వంటి వాటిలో 9.27 శాతం మంది పురుషులతో పోలిస్తే 20 శాతం మంది మహిళలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తమ సర్వేలో వెల్లడైందని యువర్? దోస్త్?తెలిపింది.

ద్యోగుల ఎమోషనల్ వెల్‌నెస్ స్టేట్" నివేదిక ప్రకారం 21నుంచి 30 సంవత్సరాల మధ్య ఉన్న 64.42 శాతం మహిళా ఉద్యోగులు , కార్మికులు అత్యంత ఒత్తిడికి గురవుతున్నారు. 31 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉన్న కార్మికులు 59.81 శాతం, 41 నుంచి 50 సంవత్సరాల లోపు వారు 53.5 శాతం మంది ఎక్కువ టెన్షన్? కు గురవుతున్నారని నివేదికలో తెలిపింది. వర్క్? ప్లేస్? లో మార్పు.. రిమోట్ , హైబ్రిడ్ వర్క్ మోడల్స్21-నుంచి 30 ఏళ్ల జనాభాపై ప్రభావం చూపుతుందని ఉద్యోగుల ఎమోషనల్ వెల్‌నెస్ స్టేట్ నివేదిక ద్వారా తెలుస్తోంది. ఐటీ సెక్టార్?, ట్రాన్స్?పోర్ట్?, మీడియా, బిజినెస్? ఇంకా కొన్ని రంగాల ఉద్యోగులను సర్వే చేశారు.

# అన్నం తినడానికి.. తిన్న తరువాత చేతులు కడగడానికి కూడా రూల్స్ ఉన్నాయట




హైదరాబాద్ పెన్ పవర్:సాధారణంగా అన్నం తినేటప్పుడు చేతులు కడుక్కుంటాం. ఆఫీసుల్లో లంచ్? చేసేటప్పుడు.. ప్లేట్లను కూడా సబ్బుతో కడుక్కుంటాం. ఆ తరువాత వాటిని పక్కన పడేస్తాం. క్లీనింగ్? స్టాఫ్? వచ్చి క్లీన్? చేస్తారు. ఇది రొటీన్?... అదే ఇంట్లో అయితే చాలామంది. ... తినే ముందు వాష్? బేసిన్? దగ్గరకో.. ట్యాప్? దగ్గరకో వెళ్లి కడుక్కుంటాం.. తిన్న తరువాత ... అదే కంచంలో కడిగేసుకొని పక్కనే ఉన్న టవల్?కో లేదా ఒంటికి ఉన్న చొక్కాకో తుడిచేసుకుంటాం. కాని జ్యోతిష్య నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా చేయడం వలన చాలా ఇబ్బందులు వస్తాయని చెబుతున్నారు. తిన్న తరువాత చేతులను శుభ్రం చేసుకోవడానికి కొన్ని రూల్స్? ఉన్నాయట.. ఇమనం ఆహారాన్ని తినే సమయంలో ఉన్న కొన్ని నియమాల గురించి తెలుసుకుందాం..

సనాతన హిందూ ధర్మంలో ఆహారానికి సంబంధించి అనేక నియమాలను పేర్కొన్నారు. ఆహారం, ధాన్యాన్ని దేవతా స్వరూపంగా భావిస్తారు. అందుకనే తినే ఆహారం, ఆహారం తినే సమయం, కూర్చునే దిశ ఇలా అన్నింటికీ నియమాలు పెట్టారు. అయితే ఎక్కువ మంది తాము ఆహారం తిన్న తర్వాత.. అదే ప్లేట్? లో చేతులు కడుక్కుంటారు. అయితే ఇలా ఆహారం తిన్న ప్లేట్‌లో చేతులు కడుక్కోవడం అశుభం. ఇలా చేయడం వలన అన్నపూర్ణ దేవికి కోపం వచ్చి మొత్తం కుటుంబంపై చెడు ప్రభావం చూపుతుందని నమ్ముతారు. అన్నపూర్ణ దేవికి ఆగ్రహం కలిగితే ఆ ప్రభావం వ్యక్తి పై మాత్రమే కాదు ఆ కుటుంబంపై కూడా పడుతుంది. పేదరిక బారిన పడతారని శాస్త్రాల్లో చెప్పారు.

**ఆహారం తినే ప్లేట్ లో పెట్టుకునే ఆహారం..**

ఆహారం తినే సమయంలో మొట్ట మొదటిగా గుర్తుంచుకోవాల్సింది.. ఎంత తినగలరో అంతే ఆహారాన్ని ప్లేట్ లో పెట్టుకోవాలి. అంతేకాదు తినే ఆహారాన్ని ఎక్కువ పెట్టుకుని వృధా చేయడం వలన అన్నపూర్ణాదేవికి ఆగ్రహం కలుగుతుంది. అంతే కాదు.. తినే సమయంలో ఎక్కువగా ఆహారం పెట్టుకోవడం వలన చూసే వారికి కూడా ఇబ్బంది కరంగా మారుతుంది.

పురాణాల ప్రకారం ఆహారాన్ని అగౌరవపరచడం గొప్ప పాపంగా పరిగణించబడుతుంది. ఆహారాన్ని వృధా కాకుండా ఉండే విధంగా ప్లేట్‌లో ఆహారాన్ని పెట్టుకోవాలి. ప్లేట్‌లో ఆహారాన్ని వదలకూడదు. పళ్లెంలో భోజనం వదిలి పెట్టడం వలన అన్నపూర్ణ దేవికి కోపం వస్తుంది. ప్లేట్‌లో తింటూ తింటూ ఆహారం వదిలివేయడం చెడు అలవాటుగా మారుతుంది. ఇలా మళ్లీ మళ్లీ చేస్తారు.. తినే ఆహారం వృధా పడవేయడం లక్ష్మీదేవిని ఆగ్రహం కలిగిస్తుంది. ఇలా చేయడం వల్ల ఇంట్లో వింత సమస్యలు తలెత్తుతాయని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు.

**తినే కంచంలో చేతులు కడుక్కోవడం..**

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఆహారం తిన్న తర్వాత అదే ప్లేట్ లో చేతులు కడుక్కోవడం వల్ల సంపదకు దేవత అయిన లక్ష్మి దేవి, ఆహార అధిదేవత అన్నపూర్ణ దేవికి కోపం తెప్పిస్తుంది. తిన్న తర్వాత ఎప్పుడూ తిన్న ప్లేట్ లో చేతులు కడగకూడదని అంటారు. ఆహారంలోని ప్రతి మెతుకుని గౌరవించాలి. అన్నం పరబ్రహ్మ స్వరూపం కదా..! అలాంటి పవిత్రమైన పదార్థంలో చేతులు కడగవద్దని పండితులు సూచిస్తున్నారు.

# తెలంగాణ సీఎం అమెరికా పర్యటన ఖరారు.. వెళ్లేది ఎప్పుడంటే..!



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ అమెరికాలోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు అధికారుల బృందం అమెరికాలో పర్యటించనుంది. వచ్చే నెల 3న రాత్రి హైదరాబాద్ నుంచి ఈ బృందం అమెరికా వెళుతుంది. డాలస్ సహా వివిధ రాష్ట్రాలలో పర్యటించి, తెలంగాణకు పెట్టుబడులను ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తుంది. అమెరికా పారిశ్రామికవేత్తలను కలిసి తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వ విధానాలను వివరించనుంది. సీఎం రేవంత్ రెడ్డి బృందం వారం రోజుల పాటు అమెరికాలో పర్యటించనుంది. ఈ టూర్ లో పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. సీఎం తన పర్యటన ముగించుకుని ఆగస్టు 11న హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

# ఓఆర్ఆర్ దగ్గర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు బీటెక్ విద్యార్థులు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ దుండిగల్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓఆర్ఆర్ ఎగ్జిట్ 5 దగ్గర రోడ్డుపై ఆగి ఉన్న లారీని స్కోడా కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో వీఎన్ఆర్ కాలేజీకి చెందిన ముగ్గురు బీటెక్ విద్యార్థులు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కారు కుత్బుల్లాపూర్ నుంచి దుండిగల్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో కాసేపు రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు గాయపడిన వారిని స్థానిక మల్లారెడ్డి హస్పిటల్ కు తరలించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కారు అతి వేగమే ప్రమాదానికి కారణం అని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# రుణమాఫీ సంబరాల్లో సిద్దిపేట కలెక్టర్ పాల్గొనడం ఏమిటి?: పల్లా రాజేశ్వర్ రెడ్డి

## రైతులకు కాంగ్రెస్ ఆందోళన మిగిల్చిందని విమర్శ

## రైతులకు చేసింది గోరంత... చెప్పేది కొండంత అని ఎద్దేవా

## రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** రైతు రుణమాఫీ నేపథ్యంలో కాంగ్రెస్ నేతల సంబరాల్లో సిద్దిపేట కలెక్టర్ పాల్గొనడం ఏమిటని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో కలెక్టర్ పాల్గొనడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే కాంగ్రెస్ ఆందోళన మిగిల్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకేసారి రుణమాఫీ చేస్తామని చెప్పిన హామీ ఏమైందో చెప్పాలన్నారు. రైతుల రుణమాఫీ కోసం రూ.6 వేల కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసింది గోరంత.. చెప్పేది కొండంత అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో మొదటి విడతలో 35 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేశారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షల పేరుతో కొంతమంది రైతులకే మాఫీని చేసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. రైతు భరోసా కింద రైతులకు వెంటనే పెట్టుబడిసాయం అందించాలని డిమాండ్ చేశారు.

ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆరే అన్నారు. రైతుబంధు కింద కేసీఆర్ రూ.70 వేల కోట్లు ఇచ్చారని పేర్కొన్నారు. 3 కోట్ల టన్నుల ధాన్యాన్ని కేసీఆర్ హయాంలో రైతులు పండించారని వెల్లడించారు. కేసీఆర్ కట్టించిన రైతు వేదికల్లో కాంగ్రెస్ సంబురాలు చేసిందని చురక అంటించారు. కాంగ్రెస్ నాయకులకు బూతులు తప్ప రైతులపై శ్రద్ధలేదని విమర్శించారు.

# ఇది యూపీనా?.. నాజీల జర్మనీయా?.. పోలీసుల ఆదేశాలపై విపక్షాల ఫైర్

**ఈ నెల 22 నుంచి కన్వర్ యాత్ర**

**యూపీలో 240 కిలోమీటర్ల మేర సాగనున్న యాత్ర**

**యాత్ర సాగే మార్గాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు తమ యజమానుల పేర్లు ప్రదర్శించాలని ఆదేశాలు**

**తీవ్రంగా స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ**




**హైదరాబాద్ పెన్ పవర్:**ఉత్తర ప్రదేశ్ పోలీసుల తాజా ఆదేశాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్వర్ యాత్ర సాగే మార్గంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, ఇతర ఆహార పదార్థాలు విక్రయించే వారు తమ యజమానుల పేర్లను స్వచ్ఛందంగా ప్రదర్శించాలని ముజఫర్‌నగర్ పోలీసులు ఆదేశాలు జారీచేశారు. ఈ ఆదేశాలపై విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. దక్షిణాఫ్రికాలోని వర్ణవివక్ష, హిట్లర్ జర్మనీ విధానాలను రుద్దుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

శివ భక్తులు చేపట్టే కన్వర్ యాత్ర ఈ నెల 22 నుంచి ప్రారంభం కానుంది. ఉత్తరప్రదేశ్‌లోని దాదాపు 240 కిలోమీటర్ల మేర ఈ యాత్ర సాగుతుంది. ఈ నేపథ్యంలో యాత్ర సాగే మార్గంలో హోటళ్లు, దాబాలు, రోడ్డు పక్కన ఉండే ఆహార పదార్థాల విక్రేతలు తమ యాజమానుల పేర్లను కానీ, లేదంటే ఆయా స్టాళ్లలో ఉండే వారి పేర్లను కానీ ప్రదర్శించాలని ముజఫర్‌నగర్ సీనియర్ ఎస్పీ అభిషేక్ సింగ్ ఆదేశాలు జారీచేశారు.

**పొరపాటున కూడా కొనొద్దనేగా: ఒవైసీ**

ఈ ఆదేశాలపై ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ముస్లింల షాపుల నుంచి కన్వర్ యాత్రికులు పొరపాటున కూడా ఏమీ కొనకుండా ఉండేందుకే పోలీసులు ఈ ఆదేశాలు జారీచేశారని ఆరోపించారు. సౌతాఫ్రికాలో వర్ణవివక్ష, హిట్లర్ జర్మనీలోని 'జుడెన్ బాయ్‌కాట్'తో దీనిని పోల్చారు. బాలీవుడ్ పాటల రచయిత జావెద్ అక్తర్ కూడా ఈ ఆదేశాలను తప్పుబట్టారు. నాజీ జర్మనీలోనూ ఇలా ప్రత్యేకంగా కొందరి దుకాణాలు, ఇళ్లను మార్క్ చేసేవారని గుర్తు చేశారు.

**అబ్బే.. అందుక్కాదు: పోలీసులు**

వివాదాస్పద ఆదేశాలపై విమర్శలు రావడంతో పోలీసులు వివరణ ఇచ్చారు. ఇందులో మతపరమైన ఎలాంటి వివక్ష లేదని, కన్వర్ యాత్రికుల సౌలభ్యం కోసమే ఈ ఆదేశాలని పేర్కొన్నారు. రెస్టారెంట్లు, దాబాలు, హోటళ్లలో అన్ని రకాల ఆహార పదార్థాలు విక్రయిస్తారని, యాత్రికులు గందరగోళానికి గురై తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకే ఈ ఆదేశాలు జారీచేసినట్లు పేర్కొన్నారు.

## అమెరికాలో బాగా సంపాదిస్తున్నది భారత సంతతి వాళ్లే... మస్క్ ఆసక్తికర ట్వీట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ వ్యాపార దిగ్గజం ఎలాన్ మస్క్ ఆసక్తికర ట్వీట్ చేశారు. నిజంగా అమెరికా అవకాశాలకు నెలవు అని అభివర్ణించారు. ఈ మేరకు అమెరికాలో అత్యధికంగా సంపాదిస్తున్న విదేశీ సంతతి ప్రజల జాబితాను పంచుకున్నారు. అందులో భారత సంతతి ప్రజలే నెంబర్ వన్ స్థానంలో ఉన్నారు. 2018 నాటి ఆ డేటా ప్రకారం... అమెరికాలో భారత సంతతి ప్రజల కుటుంబ ఆదాయం రూ.1 కోటి అని వెల్లడించారు. టాప్-5లో భారత్ తర్వాత స్థానాల్లో తైవాన్ సంతతి ప్రజలు (రూ.80 లక్షలు), చైనా సంతతి ప్రజలు (రూ.68 లక్షలు), జపాన్ సంతతి ప్రజలు (రూ.66 లక్షలు), పాకిస్థాన్ సంతతి ప్రజలు (రూ.64 లక్షలు) ఉన్నారు. ఇక, శ్వేతజాతి అమెరికన్ల కుటుంబ ఆదాయం రూ.55 లక్షలు కాగా... రూ.56 లక్షల ఆదాయంతో వియత్నాం సంతతి ప్రజలు అమెరికన్ల కంటే ఒక మెట్టు పైన ఉన్నారు.

## హైడ్రా ఛైర్మన్‌గా సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు,విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా( మైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్) ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించనున్నారు. సభ్యులుగా రెవెన్యూ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి ,హైదరాబాద్ మంత్రులు వీరితో పాటు సీఎస్, డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రటరీ జీహెచ్ఎంసీ మేయర్ ఉండనున్నారు. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ వరకు ఆస్తుల పరిరక్షణ, విప్తతు సంరక్షణపై పనిచేయనుంది హైడ్రా. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా)ను బలమైన వ్యవస్థగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇంతకుముందు ఉన్న ఎన్?ఫోర్స్?మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ విభాగం పేరును హైడ్రాగా మార్చి కీలక బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ ?హైదరాబాద్? పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలను కాపాడుతూ అక్రమ నిర్మాణాలకు చెక్?పెట్టేందుకు హైడ్రా పనిచేస్తుంది. ఈ వింగ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ పరిధిలోనే పని చేస్తుందని తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, విజిలెన్స్, ట్రాఫిక్, విద్యుత్, పోలీస్ విభాగాలను సమన్వయం చేసుకుంటూ హైడ్రా పని చేయాలని.. అందుకు తగ్గట్టు దాని వ్యవస్థాగత నిర్మాణం, విధివిధానాలు ఉండాలని సూచించారు.

# డీఎన్ఏ టెస్టులో ఏమీ లేదని తేలితే విజయసాయిరెడ్డికి సాష్టాంగ నమస్కారం చేస్తా: మదన్ మోహన్

### తన భార్య శాంతికి పుట్టిన బిడ్డకు తండ్రెవరో తేలాలంటున్న మదన్

### విజయసాయి ముందుకొచ్చి డీఎన్ఏ టెస్టు చేయించుకోవాలని సూచన

### బాబుకు తండ్రెవరో తేలితేనే తనకు, శాంతికి రిలీఫ్ అని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:**తన భార్య శాంతికి పుట్టిన బిడ్డకు తండ్రెవరో తేలాలని కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి మదన్ మోహన్ మరోసారి మీడియా ముందుకు వచ్చారు. శాంతి చెప్పిన వివరాల మేరకే తాను విజయసాయిరెడ్డిపై ఆరోపణలు చేశానని, ఆయన కూడా ముందుకు వచ్చి డీఎన్ఏ టెస్టు చేయించుకోవాలని మదన్ కోరారు. "నేను కోరుకునేది ఒక్కటే... ఆ బిడ్డకు తండ్రెవరో డీఎన్ఏ టెస్టు ద్వారా తేల్చాలి. నేను ఎవరి పేర్లయితే తెరపైకి తెచ్చానో వారిని కోర్టు ద్వారా పిలిపించి డీఎన్ఏ టెస్టు చేయించాలి. బాబుకు తండ్రెవరో తేలితే నాకు రిలీఫ్, శాంతికి రిలీఫ్. ఇంత పెద్ద ఆటలో నలిగిపోతోంది ఇద్దరమే... నేను, శాంతి. ఇద్దరం రోడ్డుమీదికి వచ్చాం! సమస్య పెద్దదవుతోంది!

ఇంత భయంకరమైన గొడవ జరుగుతుంటే పోతిరెడ్డి సుభాష్ ఎందుకు అజ్ఞాతంలోకి వెళ్లాడో అర్థం కావడంలేదు. మీడియా కూడా ఒత్తిడి తీసుకురావాలి. అతడెందుకు అజ్ఞాతంలోకి వెళ్లాడు? దాని వెనుక ఏమైనా అజెండా ఉందా? ఇంకా ఏమైనా కుట్రలు ఉన్నాయా? సుభాష్ తన భర్త అని శాంతి చెబుతున్నప్పుడు... అతడు కూడా ముందుకు వచ్చి తన వాదన వినిపించాలి కదా. అతడికి కూడా ఇప్పటికే పెళ్లయింది... భార్య ఉంది, 9వ తరగతి చదివే కూతురు ఉంది. హైదరాబాదులోనే రవీంద్రభారతి సమీపంలో ఉంటారు. ఇక, విజయసాయిరెడ్డి నా తండ్రి వంటివారు. ఆయన ముందుకు వచ్చి డీఎన్ఏ టెస్టు చేయించుకుని తన నిజాయతీని నిరూపించుకోవడంలో ఏ తప్పు లేదు. డీఎన్ఏ టెస్టులో ఏమీ లేకపోతే నేను ఆయనకు సాష్టాంగ నమస్కారం చేస్తాను.



ఇప్పటివరకు నేను శాంతితో విడాకులు తీసుకోలేదు. మేం 2016లోనే విడాకులు తీసుకున్నట్టు శాంతి చూపిస్తున్న డాక్యుమెంట్ ఒరిజినల్ కాదు. అందువల్ల, ఆ బిడ్డకు తండ్రెవరో తేలితేనే భవిష్యత్తులో నాకు సమస్యలు రాకుండా ఉంటాయి" అని మదన్ స్పష్టం చేశారు.

# మైక్రోసాఫ్ట్ ఎఫెక్ట్.. ప్రపంచవ్యాప్తంగా విమాన సేవల్లో అంతరాయం

### విండోస్ లో తలెత్తిన సాంకేతిక సమస్య..

### భారత్, అమెరికా, ఆస్ట్రేలియాలో పలు సేవలకు బ్రేక్

### సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ వెల్లడి

### స్టాక్ మార్కెట్ పైనా ప్రభావం




**హైదరాబాద్ పెన్ పవర్:**మైక్రోసాఫ్ట్ విండోస్ లో ఏర్పడిన సాంకేతిక సమస్య వల్ల ప్రపంచవ్యాప్తంగా విమాన సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఆన్ లైన్ సేవలతో పాటు టికెట్ బుకింగ్, చెక్ ఇన్ లపైనా ప్రభావం పడింది. దీంతో పలు విమానాలు రద్దవగా, మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ ఎఫెక్ట్ స్టాక్ మార్కెట్ తో పాటు ఇతర మార్కెట్లపైనా పడిందని, ఆయా మార్కెట్లు డౌన్ అయ్యాయని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా మీడియా, టెలికాం, విమాన, బ్యాంకింగ్ సేవలపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. సమస్య వెంటనే పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున గందరగోళం తలెత్తే సూచనలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ తో పాటు అమెరికా, ఆస్ట్రేలియాలో మైక్రోసాఫ్ట్ విండోస్ యూజర్లు సమస్యను ఎదుర్కొంటున్నారని వివరించారు. దీనిపై ఆస్ట్రేలియా ప్రభుత్వం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది.

**ఏం జరిగిందంటే..**

విండోస్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా యూజర్లకు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ దర్శనమిస్తోంది. ల్యాప్‌ట్యాప్, పీసీ స్క్రీన్‌లపై ఈ ఎర్రర్ కనిపించి, ఆపై సిస్టమ్ షట్‌డౌన్ గానీ, రీస్టార్ట్ గానీ అవుతోందని సోషల్ మీడియాలో యూజర్లు పోస్టులు పెడుతున్నారు. స్క్రీన్ షాట్లు తీసి అప్ లోడ్ చేస్తున్నారు. ఈ సమస్యను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించేందుకు తమ టెక్నికల్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారని మైక్రోసాఫ్ట్ తెలిపింది. మైక్రోసాఫ్ట్ 365 యాప్స్, సర్వీసుల్లో తలెత్తిన సమస్యను పరిష్కరిస్తున్నామని మైక్రోసాఫ్ట్ ట్వీట్ చేసింది.

**ముంబై ఎయిర్ పోర్టులో..**

ముంబైలోని చెక్-ఇన్ సేవలపై మైక్రోసాఫ్ట్ విండోస్ ఎఫెక్ట్ కనిపించింది. దీంతో తాత్కాలికంగా సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండిగో, అకాసా, స్పైస్‌జెట్ సంస్థలు ట్విట్టర్ ద్వారా ప్రకటించాయి. దేశవ్యాప్తంగా విమానాలపై ప్రభావం పడిందని ఎయిర్ లైన్స్ వర్గాలు తెలిపాయి. విదేశాల్లోనూ విమాన సేవలు ఆలస్యం, పూర్తిగా రద్దవడం జరుగుతోంది. అమెరికాలో ఫ్రంటీయర్ ఎయిర్‌లైన్స్ సంస్థ కొన్ని విమానాలను రద్దు చేసింది.

**మైక్రోసాఫ్ట్ ఎఫెక్ట్ ఎక్కడెక్కడంటే..**

డొమెస్టిక్ ఎయిర్ లైన్స్ కంపెనీల్లో చెకిన్, బుకింగ్ సహా పలు సేవలలో అంతరాయం

లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సేవల్లో అంతరాయం, నిలిచిన మెట్రో సర్వీసులు

అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ కార్యకలాపాలకు అంతరాయం

అత్యవసర సర్వీస్ 911 సేవలకూ ఇబ్బందులు

ఆస్ట్రేలియాలో వార్తాసంస్థల ప్రసారాలు, సూపర్ మార్కెట్లు, బ్యాంకులలో కార్డుల వినియోగంలో సమస్యలు

# భద్రాద్రి జిల్లాలో పెద్దవాగుకు గండి.. హెలికాప్టర్ సాయంతో కూలీల ప్రాణాలు కాపాడిన ఎన్డీఆర్ఎఫ్.

- వరద నీటిలో కొట్టుకుపోయిన వందల పశువులు.. వేల ఎకరాల్లో పంట నష్టం
- రాత్రంతా కొండలు, గుట్టలపై తలదాచుకున్న ప్రజలు
- భద్రాచలంలో ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న గోదావరి నది
- చిక్కుకుపోయిన కూలీలను రక్షించిన ఎన్డీఆర్ఎఫ్





**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలోని పెద్దవాగు ప్రాజెక్టుకు గతరాత్రి రెండుచోట్ల గండిపడింది. దీంతో ప్రాజెక్టు మొత్తం ఖాళీ అయింది. ఈ క్రమంలో వరద ప్రవాహంలో వందల సంఖ్యలో పశువులు కొట్టుకుపోయాయి. వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పలు గ్రామాల ప్రజలు రాత్రంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కొండలు, గుట్టలు, ఎత్తైన భవనాలపై గడిపారు. మరోవైపు, ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి చేరుతున్న వరదతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరిగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. నిన్న ఇక్కడ 20 అడుగులు ఉన్న నీటమట్టం ఈ ఉదయం 9 గంటలకు 24.5 అడుగులకు చేరుకుంది. ఎగువన ఉన్న పేరూరులో 40.86 అడుగుల నీటిమట్టం నమోదైంది.

నీటిమట్టం 43 అడుగులకు చేరుకోగానే మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేయనున్నారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం గజ ఈతగాళ్లు, పడవలు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు.

**హెలికాప్టర్ సాయంతో కూలీలను రక్షించిన ఎన్డీఆర్ఎఫ్**

బుధవారం రాత్రి నుంచి భద్రాద్రి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో పెద్దవాగులో భారీగా నీరు చేరింది. దీంతో బచ్చువారిగూడెం–నారాయణపురం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వాగుకు గండిపడడంతో గుమ్మడవల్లి–కొత్తూరు గ్రామాలు నీట మునిగాయి. దీంతో అటుగా వెళ్తున్న ప్రయాణికులు, కూలీలు దాదాపు 25 మంది చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ సాయంతో వారిని రక్షించి గమ్యస్థానాలకు చేర్చారు.

## యాదాద్రిని దర్శించుకున్న సీనియర్ నటుడు తనికెళ్ల భరణి.. అపురూప కానుక అందించిన యాదాద్రి పండితులు

### భార్య దుర్గాభవాని జన్మదినం సందర్భంగా లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న తనికెళ్ల భరణి

### పురాణపండ రచనా సంకలనాలు అందించిన వేదపండితులు

### శ్రీనివాస్ దైవీయ స్పృహ, నిస్వార్థసేవ తనకు తెలుసన్న భరణి






**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రముఖ సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి నిన్న కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భరణి దంపతులకు ఆలయ వేదపండితులు ఆశీర్వచనం చేసి మంత్రనయ జ్ఞాపికలుగా ప్రముఖ రచయిత, శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్ రచించిన గ్రంథాలను అందించారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. తన భార్య దుర్గాభవాని జన్మదినం సందర్భంగా స్వామి దర్శనానికి వచ్చినట్టు తెలిపారు. స్వామి దర్శనం, అనుగ్రహం పుష్కలంగా లభించాయని పేర్కొన్నారు. హృదయాన్ని కరిగించే భక్తినీ, అనితర సాధ్యమైన కవితా రీతిని మేళవించి ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ చేస్తున్న రచనా సంకలన గ్రంథవైభవం, ధార్మిక చైతన్యం అనితర సాధ్యమని ప్రశంసించారు. శ్రీనివాస్ దైవీయ స్పృహ, నిస్వార్థసేవ తనకు తెలుసనని కొనియాడారు.

'జ్ఞాన మహాయజ్ఞ కేంద్రం సంస్థ ప్రచురించిన పురాణపండ శ్రీనివాస్ రచనా సంకలనాలను లక్షలాదిమంది భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తుండడంపై

యాదాద్రి శ్రీనివాస్ శర్మ సహా పండిత వర్గాలు అభినందనలు తెలిపాయి. కాగా, పురాణపండ గ్రంథాలను బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంతోపాటు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ వీటిని భక్తులకు పంపిణీ చేస్తున్నారు.

## ఉజ్జయిని మహంకాళి బోనాలు .. 1500 మంది పోలీసులతో బందోబస్తు






**హైదరాబాద్ పెన్ పవర్:**సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్. జూలై21,22న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు జరగనున్నాయని తెలిపారు. ఆదివారం మహంకాళి బోనాలు,ఆ తర్వాత రోజు రంగం, అంబారీ కార్యక్రమం ఉంటుందన్నారు. బోనాల జాతర సందర్భంగా ఈ సారి నెల రోజుల నుంచి ఏర్పాట్లపై కసరత్తు చేశామని చెప్పారు. మహంకాళి బోనాలకు 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. టెంపుల్ చుట్టూ పక్కల క్యూ లైన్లలో కలిపి మొత్తం 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు డీసీపీ రష్మి పెరుమాళ్.మహిళ భద్రత కోసం షీ టీంలు ఏర్పాటు చేశామని తెలిపారు.

భక్తుల దర్శనానికి ఆరు క్యూ లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు డీసీపీ రష్మి పెరుమాళ్. అన్ని లైన్లలో ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో రెండు ప్రత్యేక లైన్స్ బోనాలతో వచ్చే వారికి ఏర్పాటు చేశాము. మిగిలిన సామాన్య భక్తుల దర్శనం కోసం క్యూ లైన్ ఏర్పాటు చేశాము. మరో రెండు లైన్లు దేవాలయం పాసులు జారీ చేసిన వారికి ఏర్పాటు చేశాం. అమ్మవారికి బోనం సమర్పించేందుకు వచ్చే వారికి ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశాము. బోనం ఎత్తుకొని వచ్చే వారితో పాటు ఐదుగురికి అనుమతి ఉంటుంది. ప్రసాదం కౌంటర్ల కూడా ఈసారి ఎక్కువగా ఏర్పాటు చేశాము. ఎగ్జిట్ పాయింట్ దగ్గర ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశాము. బోనాలకు వచ్చే వారు పోలీసులకు సహకరించాలి. గతేడాదితో పోల్చుకుంటే.. ఈసారి ఎక్కువ మంది వస్తారని అంచనా వేస్తున్నాము. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు డీసీపీ. భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు డీసీపీ రష్మి పెరుమాళ్.10 నుంచి 15 లక్షలు మంది వస్తారని అంచనా. శివ శక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాము. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి. వాళ్లు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం 1:30నుండి 4 గంటల మధ్య వారు రావాలి. శివ శక్తులు, బోగినిలు బాటా నుంచి రావాలి..

జంక్షన్ నుంచి నేరుగా టెంపుల్ లోకి రావొచ్చు. ఒక్కో శివ శక్తులకు బోగినిలకుతో పాటు ఐదుగురికి అనుమతి ఉంటుంది. వారితో గుంపులు గుంపులుగా వస్తారు కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నాము. ఈసారి స్థానికుల అభిప్రాయాన్ని పలుమార్లు తీసుకున్న తర్వాతే ఏర్పాట్లు చేశాము. రెండు రోజుల పాటు మా బందోబస్తు ఉంటుంది. ఫలహారం బండ్ల కోసం ఈసారి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పెట్టామని చెప్పారు డీసీపీ రష్మి పెరుమాళ్.